నమస్తే తెలంగాణ
మెదక్
8 | హైదరాబాద్, బుధవారం 10 జనవరి 2024 | MEDAK

మొక్కజొన్నలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

మొక్కజొన్న సాగులో సస్యరక్షణ చర్యలు చేపడితేనే అధిక దిగుబడులు వస్తాయని కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ సహాయాధికారి (హైదరాబాద్- జిడిమెట్ల) రవిశంకర్ సూచించారు. చేగుంట మండలం మక్కరాజిపేట గ్రామంలో మంగళవారం రైతులకు మొక్కజొన్న పంట సాగు పద్ధతులు, సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. -చేగుంట, జనవరి 9

ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డికి జ్ఞాపికను అందజేసి సన్మానిస్తున్న క్రైస్తవులు

ఓటర్ల సంఖ్య @4.41,980



- ముసాయిదా జాబితా విడుదల
- పురుష ఓటర్ల కంటే స్త్రీలే అధికం
- ఫిబ్రవరి 8న తుది ఓటర్ల జాబితా

మెదక్, జనవరి 9 (నమస్తే తెలంగాణ) : లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఓటరు ముసాయిదా జాబితాను జిల్లా అధికార యంత్రాంగం విడుదల చేసింది. మెదక్ జిల్లావ్యాప్తంగా 4.41,980 లక్షల మంది ఓటర్లు ఉన్నట్టు అధికారులు తేల్చారు. ఇందులో పురుష ఓటర్లు 2,13,256 మంది, స్త్రీలు 2,28,341మందితో పాటు ఇతరులు 11 మంది ఉన్నారు. పురుష ఓటర్ల కంటే స్త్రీలు 14,713 మంది ఎక్కువగా నమోదయ్యారు. ఓటరు జాబితాలను మండల కేంద్రాలు, గ్రామాల వారీగా అందుబాటులో ఉంచారు.

20, 21 తేదీల్లో ఓటరు నమోదు శిబిరాలు

ఈ నెల 20, 21 తేదీల్లో ఓటరు నమోదుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నారు. బీఎల్వోలు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో రెండు రోజులపాటు ఓటర్లకు అందుబాటులో ఉంటారు. ఓటరుగా పేరు నమోదు, పేరు తొలిగింపు, పోలింగ్ కేంద్రం మార్పు, పేర్లలో తప్పులుంటే బీఎల్వోల వద్దకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిసున్నారు. ముసాయిదా ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21వ తేదీ వరకు తహసీల్ కార్యాలయాల్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఓటరు జాబితాలో పేరు లేనివారు ఫారం-6లో వివరాలు నమోదు చేసి, ఆన్‌లైన్ లేదా తహసీల్ కార్యాలయాల్లో దరఖాస్తులను అందించాలి. ముసాయిదా ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలు, ఓటరు నమోదు, సవరణల కోసం వచ్చిన దరఖాస్తులను ఫిబ్రవరి 5వ తేదీ వరకు పరిశీలిస్తారు. 8న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నారు.

మెదక్ జిల్లాలో..

నియోజకవర్గం	మహిళలు	పురుషులు	ఇతరులు	మొత్తం
మెదక్	1,13,256	1,03,657	5	2,16,918
నర్సాపూర్	1,15,085	1,09,971	6	2,25,062
	2,28,341	2,13,628	11	4,41,980



కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని మతాలకు ప్రాధాన్యం

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్, జనవరి 9 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్రంలోని అన్ని మతాలకు న్యాయం జరిగిందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని సాయికృష్ణ గార్డెన్స్‌లో నిర్వహించిన క్రైస్తవ ఆశీర్వాద సభ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. అన్ని కులాలు, మతాల వారు ఐక్యమత్యంతో ముందుకు పోవా లన్నారు. తన విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానన్నారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ నయూమొద్దీన్, పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, ఫాస్టర్లు, క్రిస్టియన్లు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే

నర్సాపూర్ మండలం ఆడ్మాపూర్ గ్రామానికి చెందిన సాయికుమార్‌చారికి అత్యవసర వైద్యచికిత్సకు రూ. 1.50లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ చెక్కును మంగళవారం నర్సాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ నయూమొద్దీన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు సూరారం నర్సింహులు, రాకేశ్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

గ్రామాలాభివృద్ధికి కృషి.. : మెదక్ జడ్పీ చైర్‌పర్సన్

చెట్లగౌరారంలో పర్యటిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాగౌడ్

మనోహరాబాద్, జనవరి 9 : గ్రామాలాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మెదక్ జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాశేఖర్‌గౌడ్ అన్నారు. మనోహరాబాద్ మండలం చెట్లగౌరారంలో మంగళవారం పర్యటించారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు 90 శాతం పూర్తయ్యాయని, పనులను పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి కోరారు. అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి జడ్పీ నిధుల నుంచి రూ. 15 లక్షలు మంజూరు చేస్తున్నట్లు జడ్పీ చైర్‌పర్సన్ హేమలత తెలిపారు. పీఆర్ ఏఈ మధు, సర్పంచ్ నర్సయ్య, ఉప సర్పంచ్ మహేందర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సుధాకర్, మహబూబ్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి ఉన్నారు.

శబరిమలైకి తరలిన అయ్యప్ప స్వాములు

చిన్నశంకరంపేట : అయ్యప్పస్వాములకు ఇరుముడి కడుతున్న గురుస్వామి

చిన్నశంకరంపేట, జనవరి 9 : చిన్నశంకరంపేట మండలకేంద్రం నుంచి అయ్యప్ప స్వాములు మంగళవారం శబరిమలైకి తరలివెళ్లారు. గురుస్వామి వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో చిన్నశంకరంపేటలోని అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పట్లోరి మాధవి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజు లక్ష్మారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గంగానరేందర్, మాజీ సర్పంచ్ రంగారావు, స్థానిక నాయకుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట, జనవరి 9 : మండల కేంద్రంతోపాటు నస్కల్ లో అయ్యప్ప మాలధారస్వాములు ఇరుముడితో శబరిమలకు మంగళవారం బయలుదేరారు. నిజాంపేటలోని స్థానిక హనుమాన్ ఆలయంలో గణపతి హోమం నిర్వహించారు. నిజాంపేటకు చెందిన పెంటయ్య అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు రంజిత్‌గౌడ్, నవీన్‌రెడ్డి, రెడ్డిశెట్టి రవీందర్, వెంకటేశం, రామచంద్రం, శ్రీనివాస్‌గౌడ్, ఎర్రగౌడ్, భీమయ్య, లస్మగౌడ్, కృష్ణమూర్తి, బాలయ్య తదితరులు ఉన్నారు.

11న సంక్రాంతి ముగ్గుల పోటీలు

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 9 : మైనంపల్లి సేవాసంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ పాఠశాలలో ఈనెల 11న మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు మంగళవారం ఎమ్మెల్యే సతీమణి మైనంపల్లి శివాని తెలిపారు. పోటీల్లో ప్రథమ స్థానం పొందిన విజేతకు రూ.10 వేలు, ద్వితీయ స్థానానికి రూ.7,500, తృతీయ స్థానానికి రూ.5 వేల చొప్పున.. ఉత్తమ ముగ్గులు వేసి మరో ముగ్గురికి రూ. 5వేల చొప్పున, పోటీల్లో పాల్గొన్న మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. పోటీల్లో పాల్గొనే మహిళలు ఎవరి రంగులు వారే వెంట తెచ్చుకోవాలని సూచించారు. వివరాలకు 9908047659, 9491674731 నంబర్లను సంప్రదించాలన్నారు.

సంక్రాంతి ముగ్గుల కలర్స్ అందజేత

రామాయంపేట, జనవరి 9 : సంక్రాంతి పండుగ సందర్భంగా 11వ వార్డు కౌన్సిలర్ చిలుక గంగాధర్ మహిళలకు ముగ్గుల కలర్స్‌ను అందజేశారు. మంగళవారం 11వ వార్డులోని మహిళలకు అందించి మాట్లాడారు. ఏటా మహిళలకు ప్రత్యేకంగా సంక్రాంతి ముగ్గుల కోసం కలర్స్‌ను అందిస్తున్నామన్నారు. ముగ్గుల పోటీలను కూడా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వార్డుకు చెందిన మహిళా కమిటీ సభ్యురాలు, మహిళలు ఉన్నారు.

వార్డుల్లో పారిశుధ్య పనులు

రామాయంపేట, జనవరి 9 : పట్టణంలోని 6, 8, 11వ వార్డుల్లో పారిధ్య పనులు జోరందుకున్నాయి. మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, కౌన్సిలర్లు దేమె యాదగిరి, చిలుక గంగాధర్ మున్సిపల్ అధికారులతో కలిసి వార్డుల్లో పర్యటించి, పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ప్రజలు స్వచ్ఛత పాటించాలని సూచించారు. పట్టణాన్ని స్వచ్ఛ రామాయంపేటగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

ఐపీఎల్‌ను తలపించేలా ఆడాలి

- క్రీడాకారులకు నా సహకారం ఉంటుంది
- మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి
- రామాయంపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

రామాయంపేట, జనవరి 9 : ఐపీఎల్‌ను తలపించేలా రామాయంపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను నిర్వహించాలని బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం రామాయంపేట పట్టణంలోని ఆర్‌పీఎల్ క్రికెట్ పోటీలను ప్రారంభించి, క్రీడాకారులకు దుస్తులను అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడారు. ఐపీఎల్ తరహాలో రామాయంపేటలో క్రికెట్ పోటీలు జరగాలని, క్రీడాకారులతోపాటు క్రీడాపోటీల నిర్వాహకులకు తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. నేటి నుంచి ప్రారంభమయ్యే రామాయంపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో తాను కూడా పాల్గొంటానని తెలిపారు. రామాయంపేటకు పేరు ప్రతిష్టలు తెస్తున్న క్రికెట్ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బండారి మహేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు బసన్నపల్లి మల్లేశం, శివప్రసాదరావు, శ్యాములు, సుభాష్ రాథోడ్, ఉమామహేశ్వర్, బోయిని స్వామి, మల్లేశం, రాజ్ కిషన్, సురేశ్, రాంకి, యాదేశ్, శ్రీకాంత్ సాగర్, చంద్రపు కొండల్‌రెడ్డి, క్రికెట్ పోటీల నిర్వాహకులు, క్రీడాకారులు ఉన్నారు.

మోడల్ స్కూళ్లలో అడ్మిషన్లు

రామాయంపేట, జనవరి 9 : మోడల్ స్కూళ్లలో(ఆదర్శ పాఠశాలలు) 6వ తరగతిలో చేరడానికి విద్యార్థులను దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు రామాయంపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అంతుల్‌జమాల్ ఆస్మా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరానికి 6 నుంచి 10వ తరగతిలో విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 12 నుంచి ఫిబ్రవరి 22వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఫిబ్రవరి 22 తేదీ వరకు దరఖాస్తులు అందించాలన్నారు. ఏప్రిల్ నెల 7న అర్హత పరీక్ష ఉంటుందని తెలిపారు. ఓసీ విద్యార్థులకు రూ.200, ఇతర విద్యార్థులకు రూ.125 చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

నిందితుడి అరెస్టు

మెదక్ అర్బన్, జనవరి 9 : వాహనాల తనిఖీల్లో బైక్, సిలిండర్లను దొంగతనం చేసిన వ్యక్తిని పోలీసులు మెదక్ పట్టణంలో పట్టుకున్నారు. మంగళవారం మెదక్ పట్టణ పోలీసులు బోధన్ రోడ్డులో వాహనాల తనిఖీ చేస్తుండగా ఒక గుర్తు తెలియని వ్యక్తి బైక్‌పై ఒక సిలిండర్ తీసుకొని వస్తున్నాడు. పోలీసులు అడ్డుకుని, వాహన పత్రాలను చూపించమని ఆడగగా.. లేవని చెప్పడంతో అనుమానంతో అ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. చంద్రభవన్ వెంచర్‌లో సిలిండర్‌ను, దుర్గాకాలనీలో బైక్‌ను దొంగతనం చేశానని తెలిపాడు. దొంగతనం చేసిన వ్యక్తి పాత నేరస్తుడిగా గుర్తించారు. నిందితుడు మామిడి శ్రీకాంత్ తండ్రి శ్యాముల్ వయస్సు 29 గ్రామం మఠంపల్లి జిల్లా సూర్యాపేట నివాసిగా పేర్కొన్నారు. గత సంవత్సరం నవంబర్, డిసెంబర్‌లో రామాయంపేట, తూప్రాన్, చేగుంటలో చేసిన బైక్ దొంగతనాలు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. అతడి నుంచి నాలుగు బైక్‌లు, 26 డొమెస్టిక్ సిలిండర్లు స్వాధీనం చేసుకొని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించామని మెదక్ పట్టణ సీఐ వెంకటేశ్ వివరించారు.

సాహస విద్యార్థిని గంగా..

జాతీయ సాహస శిబిరంలో గంగా

మెదక్ అర్బన్, జనవరి 9 : జాతీయ క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సాహస శిబిరంలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన తెలంగాణ బృందంలో మెదక్ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా కళాశాలలో బీ.కాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఇస్లావత్ గంగా ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ వాసంతి మంగళవారం ఒక ప్రటనలో తెలిపారు. హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మాశాలలో డిసెంబర్ 23 నుంచి జనవరి 1వ తేదీ వరకు జరిగిన జాతీయ సాహస శిబిరంలో రాష్ట్రం నుంచి 10 మంది విద్యార్థులు పాల్గొనగా, ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి ఇస్లావత్ గంగా చోటు సంపాధించుకోవడం గర్వంగా ఉందని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థిని వెంట ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శరత్ దీపిక ఉన్నారు.

టెక్నీషియన్ ఉద్యోగాలకు ఆహ్వానం

మెదక్ మున్సిపాలిటీ/పాపన్నపేట, జనవరి 9 : ఈఎంఆర్ఐ(108), ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్(ఈఎంటీ) ఉద్యోగాల కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈఎంటీ ఉద్యోగాలకు బీఎస్సీ(బీజెడ్సీ), బీఎస్సీ నర్సింగ్, బీఫార్మా, డీఫార్మా, డీఎంఎల్‌టీ/ఎంఎల్‌టీ, ఏఎన్ఎం/జీఎన్ఎం పూర్తి చేసి, 30 సంవత్సరాలలోపు వయస్సు ఉండాలన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 11వ తేదీన సంగారెడ్డి జిల్లా దవాఖానలో ఉదయం 10 గంటలకు నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు. పూర్తి వివరాలకు 7569026145 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్ సూచించారు.

12న సింగూరు నీటి విడుదల

మెదక్ కలెక్టర్ రాజర్షిషా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

మెదక్, జనవరి 9 (నమస్తే తెలంగాణ) : కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం నీటి పారుదలశాఖ అధికారులతో మెదక్ కలెక్టర్ రాజర్షిషా సమీక్ష నిర్వహించారు. 2023- 24 సంవత్సరానికి రైతులకు యాసంగి పంటల అవసరాలకు సింగూరు నుంచి ఈ నెల 12 నుంచి నీటి ని విడుదల చేస్తున్నట్లు కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. సింగూరు నీటి విడుదలతో మెదక్, హవేళీఘనపూర్, కొల్చారం, పాపన్నపేట మండలాల్లోని 21,625 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఈ నెల 12 నుంచి సింగూరు నీటిని 8 నుంచి 10 విడతల్లో ఏప్రిల్ వరకు విడుదల చేస్తామని తెలిపారు. సమీక్షలో ఎస్ఈ యేసయ్య, ఈఈ శ్రీనివాస్ రావు సిబ్బంది పాల్గొన్నారు.

31లోగా ధాన్యం మిల్లింగ్ చేయాలి

మెదక్, జనవరి 9 (నమస్తే తెలంగాణ) : ఈ నెల 31లోగా జిల్లాలోని రైస్ మిల్లర్లు తమ వద్ద ఉన్న ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మిల్లింగ్ చేయాలని, గడువులోగా మిల్లింగ్ చేయని రైస్‌మిల్లర్లపై ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రాజర్షిషా హెచ్చరించారు. మంగళవారం ఐడీవోసీ మినీ వీడియో సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటేశ్వర్లు, డీసీఎస్వో బ్రహ్మరావు, సివిల్ సప్లై డీఎం హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్‌జీటీయూ నాయకులు

సీఎంను కలిసిన ఎస్‌జీటీయూ నాయకులు

వెల్దుర్తి, జనవరి 9 : సీఎం రేవంత్‌రెడ్డిని సచివాలయంలో మంగళవారం ఎస్‌జీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్, ప్రధాన్ కార్యదర్శి వెంకటేశం తదితరులు కలిసిశారు. రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగం సమస్యలతోపాటు ఉపాధ్యాయుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిపాల్, వెంకటేశం మాట్లాడుతూ.. సీపీఎస్‌ను రద్దు చేయాలని, ప్రతిపాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలన్నారు. ప్రతి ప్రంచాయతీలో ఆదర్శ పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యోన్నతులు, బదిలీలు, ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానో పాధ్యాయుల నియామకం, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసినవారిలో ఎస్‌జీటీయూ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి అంజయ్య ఉన్నారు.

ఆన్‌లైన్ నమోదు పూర్తి చేయాలి

పరిశీలించిన అదనపు కలెక్టర్ రమేశ్

వెల్దుర్తి, జనవరి 9 : ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను వేగంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కంప్యూటర్ ఆపరేటర్లకు అదనపు కలెక్టర్ రమేశ్ సూచించారు. మంగళవారం వెల్దుర్తిలో పర్యటించి, తహసీల్, ఎంపీడీవో కార్యాలయాల్లో జరుగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తులను పరిశీలించి, ఆన్‌లైన్ నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు దరఖాస్తులో ఇచ్చిన ప్రకారమే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ కార్యాలయంలో లేకపోవడంపై అదనపు కలెక్టర్ ఆరాతీశారు. ఎంపీడీవో సరిగ్గా రావడం లేదని తెలుసుకొని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

తూప్రాన్‌లో..

తూప్రాన్, జనవరి 9 : మున్సిపల్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను అదనపు కలెక్టర్ రమేశ్ పరిశీలించారు. ఎంపీడీవో అరుంధతి, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

వెల్దుర్తి ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రమేశ్

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా తాత్కాలిక కమిటీ ఎన్నిక

మెదక్, జనవరి 9 (నమస్తే తెలంగాణ) : మత్స్య పారిశ్రామిక సహకార ఉమ్మడి మెదక్ జిల్లా సంఘం మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాలుగా విడిపోవడంతో మత్స్య పారిశ్రామిక సహకార సంఘాన్ని రద్దు చేశారు. ఈ నేపథ్యంలో మెదక్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సమావేశాన్ని మంగళవారం మెదక్ పట్టణంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ అధికారి నర్సింహరావు ఆధ్వర్యంలో తాత్కాలిక జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. చీఫ్ ప్రమోటర్‌గా రామకిష్టయ్య, డైరెక్టర్లుగా పెంటయ్య, కృష్ణ, దుర్గేశ్, భాగయ్య, స్వామి, దేవేందర్, నర్సింహులు, శ్రీనివాస్, భవానీఅంజయ్య, భాగయ్య ఎన్నికయ్యారు. మూడునెలల తర్వాత మెదక్ జిల్లాలోని అన్ని సొసైటీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.అప్పటి వరకు ఎలాంటి సమావేశాలు, సభలు నిర్వహించొద్దని జిల్లా తాత్కాలిక కమిటీ సభ్యులు తెలిపారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా కమిటీ సమావేశంపై తమకు సమాచారం లేదని కొంత మంది సభ్యులు సమావేశంలో గొడవ పడ్డారు. మత్స్య శాఖ అధికారులు నచ్చజెప్పడంతో సభ్యులు శాంతించారు.

విద్యార్థుల్లో నైపుణ్యాన్ని గుర్తించాలి

రేగోడ్ మోడల్ స్కూల్‌లో ప్రయోగ నమూనాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

రేగోడ్, జనవరి 9 : విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి, ఆసక్తి ఉన్న అంశాల్లో ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని ప్రజాప్రతినిధులు సూచించారు. రేగోడ్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో మంగళవారం 'రోబోటెక్ ఎక్స్‌పో - ఇన్నోవేటివ్ ఫెస్ట్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ ప్రయోగ నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడానికి 'రోబోటెక్ ఎక్స్‌పో - ఇన్నోవేటివ్ ఫెస్ట్' కార్యక్రమం ఉపయోగపడుతుందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దిగంబర్ రావు, ఎంపీటీసీ నాగిరెడ్డి, వార్డు సభ్యుడు హరీశ్, కో అప్షన్ సభ్యుడు చోటుమియాతోపాటు స్థానిక నాయకుడు పీర్యానాయక్ పాల్గొన్నారు.

ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి

కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయశాఖ శాస్త్రవేత్తలు

జీవన ఎరువులపై అవగాహన కల్పిస్తున్న కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

రామాయంపేట, జనవరి 9 : పంటల సాగులో రసాయన ఎరువుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని ఏవో రాజ్‌నారాయణ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శ్రీనివాస్ ఉదయ్, శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం రామాయంపేట మండలంలోని వివిధ తండాల్లో పర్యటించి, రైతులకు అవగాహన కల్పించారు. మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడితే దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. భూమిలో చౌడు పెరిగి పోషకాల సమతుల్యత దెబ్బతింటుందన్నారు. సేంద్రియ పద్ధతిలో జీవన ఎరువులను వాడాలని సూచించారు. సేంద్రియ ఎరువులు నేలలో ఉండే సూక్ష్మజీవులకు అందుబాటులో ఉంటాయన్నారు. రైతులకు జీవన ఎరువులను అందించడానికి తునికి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఎరువుల తయారీ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. తునికి కేంద్రంలో జీవన ఎరువులు అందుబాటులో ఉంటాయని సూచించారు.

రామాలయంలో ధనుర్మాస పూజలు

రామాయంపేట రాముల వారిని దర్శించుకుంటున్న భక్తులు

రామాయంపేట, జనవరి 9 : పట్టణంలోని రామాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీకృష్ణ పరమాత్ముడికి భక్తులు దీపాలంకరణ చేశారు. మహిళలు అభిషేకాలు, నైవేద్యాలు, మంగళహారతులు సమర్పించారు. వేద బ్రాహ్మణులు సత్యనారాయణ, రాఘవ, శ్రీనివాసచారి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

చెరువులో పడి వృద్ధుడు మృతి

శివ్వంపేట, జనవరి 9 : చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చండి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై రవికాంత్ రావు తెలిపిన వివరాలు.. శివ్వంపేట మండలం బొజ్యతండాకు చెందిన గుగ్లోత్ రాములు(50) ఈ నెల 8వ తేదీన ఉదయం 9గంటల ప్రాంతంలో పక్కనే ఉన్న చండి గ్రామానికి పింఛన్ డబ్బుల కోసం వెళ్లాడు. రాత్రయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికారు. ఈ క్రమంలో చండి గ్రామ శివారులోని లోతన్‌చెరువులో రాములు మృతదేహం కనిపించింది. కాలకృత్యాలకు వెళ్లి చెరువలో పడి మృతి చెందినటు పోలీసులు భావిస్తున్నారు. మృతుడి కుమారుడు గుగ్లోత్ పూల్‌సింగ్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చ